# అమ్మాయి జాగ్రత్త!

## –ఎ.వి.ఎల్. నరసింహారావు

''నేను వెళ్లిపోతానమ్మా'' సుభద్ర తల్లితో నసిగింది.

''వెళ్లిపోతావా? ఎక్కడికీ?'' తల్లి ఆశ్చర్యంగా అడిగింది.

''మా ఇంటికే!''

''ఇప్పుడేకదే వచ్చావు? పట్టుమని పదిరోజులయినా ఉండకపోతే మాకేం తృప్తిగా వుంటుంది చెప్పు.''

''నాలుగురోజులయిందికదా. ఆయనకు సదుపాయం జరగదు నేనిక్కడుంటే. అందుకే వెడతానంటున్నాను.''

''అదేమిటే! మీ అత్తగారు, తోటికోడలు ఉన్నారుకదా ఆయన సదుపాయాలు చూడ్డానికి?''

''ఔననుకో. అయినా నేనున్నట్లుంటుందా? తప్పదు'' భర్త దగ్గరకు వెళ్లిపోవాలన్నట్లు పట్టుబట్టింది సుభద్ర.

★★★

''చూశారా, చూశారా! మన సుభద్ర ఎంతెలా మారిపోయిందో? నాలుగు రోజులయిందో లేదో వచ్చి. వెళ్లిపోవాలంటోంది'' భర్త రాఘవతో విడ్డూరంగా చెప్పింది జానకి.

''నిజంగానా! అబ్బాయి దానిని బాగా మార్చేసాడన్నమాట. దానికి పెళ్లి చేయడానికి మనమెంత భయపడ్డామో. అసలు మగపురుగంటే ఆమడదూరంలో ఉండేది. నువ్వు కూడా అనేదానివికదా మన సుభద్రకు ఇంకా రెండు మూడు సంవత్సరాలుపోతేగానీ పెళ్లి చెయ్యవద్దని!''

''అవునండీ. పదహారేళ్లు నిండినా దానికింకా ధైర్యం, చిలిపితనం, కవ్వింపు, పెళ్లంటే నిర్వచనం అనేది తెలియడంలేదు. వయసు పెరిగితే నెమ్మదిగా అదే తెలుసుకుంటుంది అని కొన్నాళ్లు ఆగుదామన్నాను.''

''అదీ నిజమే. ఒక సినిమాలుగానీ, నలుగురిలో ధైర్యంగా తిరగడంగానీ ఏమీలేవు. ఈకాలం పిల్లకాదనే బెంగ నాకు ఉండేది.''

''అందుకే నేను వియ్యపురాలిగారితో అమ్మాయి అమాయకురాలని, దానిని గదిలోకి పంపినప్పుడు ఏం భయపడుతుందోనని చెప్పాను. ఆవిడ కూడా ఫర్వాలేదులెండి వదినగారూ అబ్బాయిఅంత మూర్ఖుడుగాడు అంది.''

''నేనూ చెప్పాను. వియ్యంకుడుగారితో అల్లుడు నిదానంగా ఉండాలనీ, లేకపోతే అమ్మాయి మొదటి రాత్రే బెదిరిపోతుందనీ.''

★★★

ఆ రోజు రాత్రి సుభద్రా కృష్ణారావుల శోభనం. అమ్మాయి దగ్గర ఆత్రం, ఆవేశం వద్దని, అమ్మాయి జాగ్రత్త అని వాళ్ల అమ్మానాన్న సుభద్ర గురించి చెప్పిన విషయాలు కొడుకుతో చెప్పాడు తండ్రి.

పువ్వులు, పరిమళాలతో అలంకరింపబడిన మంచం మీద కూర్చుని కృష్ణారావు సుభద్ర కోసం ఎదురు చూస్తున్నాడు. తల్లి జానకి మరికొంత మంది అమ్మలక్కలు సుభద్రకు ధైర్యం చెప్పి గదిలోకి పంపేరు పాలగ్లాసుతో.



అడల్ట్స్ ఓన్లీ!

సుభద్ర పాలగ్లాసు పట్టుకుని గుమ్మం దగ్గర నిలబడింది. కృష్ణారావు మంచంమీద నుండి లేచి గుమ్మం దగ్గర నిలబడిన భార్యవైపు నవ్వుతూ సైగ చేస్తున్నాడు రమ్మనమని. అంటీ అంటనట్లుగా ఆమె భుజం మీద చెయ్యివేసి మంచం దగ్గరకు తీసుకొచ్చాడు.

''ఈ పాలగ్లాసేమిటి?'' ఏదో పలకరించాలి కదా!

''ఏమో! మీకిమ్మన్నారు. తీసుకోండి. నేవెడతాను'' అంటూ పాలగ్లాసు అతని చేతికిచ్చి వెనుదిరిగింది.


''వెడతావా? ఎక్కడకు? వెడుదువుగానిలే. నీతో కొంచెం మాట్లాడాలి. ఇలా కూర్చో'' అంటూ నడుం మీద చెయ్యి అంటీ ముట్టకుండా వేసి కూర్చోబెట్టాడు.

''ఏమోనండీ. నాకు భయంగా వుంది'' అంటూ లేవబోయింది.

''భయంలేదు. మనిద్దరం భార్యాభర్తలం. పేర్లు కూడా బాగా కుదిరాయి. ఒకరిని



చూసి ఒకరు భయపడకూడదు. సరదాగా ఉండాలి. పువ్వులు మంచి సువాసనగా ఉన్నాయి. తెల్లచీర పైటంచు భలే బాగుంది సుమా'' అంటూ మెడమీదనున్న పైట చెంగు తన రెండు చేతులలోకి తీసుకుని చూస్తున్నాడు. పైటచెంగు చూస్తున్నట్లు చూస్తూ ఆమె వక్షోజాలపై దృష్టి కేంద్రీకరించాడు కృష్ణారావు. సుభద్ర తన చీర చెంగునే చూస్తున్నాడనుకుంటున్నట్లుగా ఉంది.




''ఇదేమిటి ఈ జాకెట్టు బొత్తాలు ఊడిపోయాయి'' జాకెట్టు బొత్తాలను సవరించబోయాడు. అతని చేయి అక్కడ కదులుతుండడంతో ఆమె కంగారు పడింది.

''అరె! జాకెట్టు లోపల బ్రా వేసుకోలేదా?''

''అయ్యో! నేను మర్చిపోయాను. అమ్మ గుర్తు చేయలేదు. వేసుకొస్తానుండండి'' అంటూ లేవబోయింది.

''దాని పనిలేదులే ఇప్పుడు. అక్కర్లేదు కూర్చో.'' అంటూ బుగ్గలమీద తడుముతూ ''ఇక్కడ మరీ ఎర్రగా కందిపోయినట్లున్నాయి. తడిచేస్తే బాగుంటుంది'' రెండు బుగ్గలనూ చుంబించాడు కృష్ణారావు.

''ఛీ...ఏంటది? చంటిపిల్లననుకుంటున్నారా?'' అమాయకంగా అంటూ బుగ్గలు తడిచేసుకుంది.

''లిప్‌స్టిక్ వేస్తే బాగుండేది. అయినా నీ ఎర్రని పెదిమలకు లిప్‌స్టిక్ అక్కర్లేదులే. నీ పెదిమలు నా పెదిమలకంటే పెద్దవేమో కదూ?'' అన్నాడు.

''ఏం కాదు, మీవే పెద్దవి'' అంది సుభద్ర.

''కొలిచి చూద్దామా?'' అంటూ తన పెదిమతో సుభద్ర పెదిమలను లోపలకు తీసుకున్నాడు.

''అయ్యో అంతా ఎంగిలిమయం. ఎవరివి పెద్దవి చెప్పండి?'' అని అడిగింది.

''సరిగ్గా కొలవనిస్తేగదా! ఇంకోసారి చూడాలి'' అంటూ మళ్లీ గట్టిగా సుభద్ర పెదిమలను జుర్రేసినట్లు ముద్దు పెట్టుకున్నాడు.

''ఇలా అయితే వెళ్లిపోతానంతే. ఊరికే ఈ ముద్దులేంటి?'' మారాం చేసింది సుభద్ర.

''సరేలే! ఇంక పడుకుందామా! అబ్బా వేడిగా వుంది. ఫ్యాను గాలి మరీ వేడిగా వుంది. నేను చొక్కా తీసేస్తాను'' అంటూ చొక్కా బనీను తీసేసాడు కృష్ణారావు.

''నేనెక్కడ పడుకోవాలి? నాకు ఉక్కగానే వుంది. మా ఇంట్లో అయితే డాబామీద పడుకునేవాళ్లం. మంచి గాలి.''

''ఇప్పుడయితేనే చల్లగా వుండాలంటే జాకెట్టు తీసేయ్. నేను చొక్కా తీసేసానుగా. అలాగే చీర కూడా తీసేయ్. లంగా ఉందిగా. చాలు'' జాకెట్టు, చీర ఒలిచేసాడు.

''ఛీ పాడు. ఇదేంటి? సిగ్గులేదా?'' చేతులు రెండు గుండెలమీద కప్పేసుకుంది.

''నీ చేతులు సరిపోవడంలేదు. ఉండు నా చేతులతో కప్పుతాను'' కృష్ణారావు తన రెండు చేతులనూ ఆమె గుండెలపై అదిమి పెట్టి పక్కనే పడుకున్నాడు.

సుభద్రకంతా ఏదోలా వుంది. ఒకప్రక్క తట్టుకోలేని తాపం. ఇంకోపక్క ఉద్రేకం. ఈ కబుర్లు వ్యాఖ్యానాలతో చాలా రాత్రయిపోయింది.

కళ్లు మూసేసుకుంది. కృష్ణారావు కూడా ఆమెను రెండు చేతుల మధ్య బిగించి పడుకున్నాడు. ఇంకా ఏమైనా చేద్దామా? బెదిరిపోతుందా అనుకుంటూనే పడుకున్నాడు ఆ రాత్రికది చాలన్నట్లు.

★★★

''ఏమ్మా! సుభద్రా! అల్లుడుగారెలా ఉన్నారు? ఆయన చెప్పినట్లు విన్నావా? రాత్రి బాగా గడిచిందా?'' అంటూ కుమార్తెను ప్రశ్నలతో ముంచెత్తింది జానకి.

''ఏమోనమ్మా. ఏంటో పెదిమలు కొలుస్తానన్నారు. బుగ్గలు ఎరుపెక్కేయన్నారు. అన్ని చోట్ల ఎంగిలి చేసేసారు. నాకేదోలా అయిపోయింది. నిద్ర పోదామనుకున్నా నిద్ర సరిగ్గా పట్టలేదు'' అమాయకంగా అనేసింది.

★★★

రెండవరోజు రాత్రి గొడవ చేయకుండా వెళ్లిపోయింది గదిలోకి సుభద్ర. కృష్ణారావు ఎదురుచూస్తూ కూర్చున్నాడు మంచంమీద. వస్తూనే ''రాత్రి పడుకున్నారుగానీ నాకు నిద్ర పట్టి చావలేదు. మా ఊళ్లో అయితే బాగా నిద్ర పోయేదాన్ని.''

''నాకూ నిద్ర పట్టలేదు. నువ్వు నిద్రపోయావనుకుని లేవలేదు. నీకు కొన్ని ఫోటోలు చూపించనా?'' అంటూ కవరులోని ఫోటోలు తీసాడు.

''ఈ రోజు కూడా నిన్నటి లాగే జాకెట్టు తీసెయ్యాలి. చీర విప్పేయాలి'' రెండూ లాగేసాడు. సుభద్ర కూడా ఏమీ గొడవ చేయలేదు.

''మరి ముద్దులు?'' అంది. నిజంగా కావలసి ఉండే అడిగిందో, అమాయకత్వమో?

''ఈరోజు ముద్దులు ఇంకా రంజుగా ఉంటాయి'' అంటూ కృష్ణారావు ఆమెను పెదవులమీద, బుగ్గలమీద, గుండెలమీద ముద్దులతో ఉక్కిరిబిక్కిరి చేసేసాడు.

''అయిందా ఫోర్‌ప్లే? ఇంకా వుందా?'' అంటూ సుభద్ర అతన్ని ఎగతాళి చేసింది.

''ఉండు. అసలు కార్యక్రమం నీకు బోధపరచాలికదా!'' తలగడ కింద పెట్టుకున్న ఫోటోలు ఒక్కొక్కటే పైకి తీసి చూపించడం ప్రారంభించాడు.

''అవేమీ చూపించక్కర్లేదు. అవన్నీ నాకు తెలుసు. మొదటి రోజంతా వృధా చేసేసారు. రెండవరోజు అప్పుడే సగం అయిపోయింది. ఇంకా ఎందుకు ఆ ఫోటోలు? మనుషులు ఎదురెదురుగా వుండగా? నా శరీరమంతా కాలిపోతోంది.''

''ఆ! ఏమిటీ నువ్వేనా మాట్లాడుతున్నది? అన్నీ నీకు తెలుసా?'' అదిరిపడ్డాడు.

''అవును నేనే. మొదటి రోజు అలా నటించాను. రెండవరోజు కూడా నటించే ఓపిక లేదు. ఇదంతా మిమ్మల్ని పరీక్షించడానికి ఆడిన నాటకం. లోపల బ్రా వద్దని నేనే అమ్మతో చెప్పాను. జాకెట్టు బొత్తాలు కొన్ని కావాలని వదిలేసాను. పాపం మిమ్మల్ని బాగా ఆడించాను. మీ సహనానికి జోహార్లు. నాకేమీ తెలియదంటే నమ్మేసారా? ఈ రోజుల్లో కూడా అంత అమాయక అమ్మాయిలు ఉంటారాండీ! ఆ ఫోటోలు దాచుకోండి. లైట్ తీసేయండి'' అంటూ అతనిని తన రెండుచేతుల మధ్య బంధించి తనవంతుగా ఆడించడం మొదలెట్టింది.

తన తండ్రి 'అమ్మాయి జాగ్రత్త' అని సుభద్ర గురించి తప్పుడు రిపోర్టు ఇచ్చాడేమిటి చెప్మా? ఎంతకీ అర్థం కాలేదు కృష్ణారావుకి.

★

# A జోక్స్

## సుఖం

''మా ఇంట్లో స్టూడెంట్స్ అద్దెకి వుంటున్నట్టు ఎలా చెప్పగలిగారు డాక్టర్''

''నువ్వే అన్నావు కదయ్యా - మా ఆవిడ నన్ను సరిగ్గాసుఖ పెట్టడం లేదని''

★★★

## పద్ధతి

''మీరు కింద పడుకోండి నేను పైన పడుకుంటాను'' అంది భార్య.

''ఏంటి ఈ రోజు నుంచి మన పద్ధతి మారిందా?'' అడిగాడు భర్త.

''మీ సంబరం చాలుగానీ నేను మంచం మీద పడుకుంటాను, మీరు కింద పడుకోండని చెప్తూంటా''

-విక్కీ (కరీంనగర్)

★★★

## హూనం

''అబ్బా! ఎప్పుడూ లేనిది నిన్న వొళ్లు హూనం చేసి చంపేశారండీ''

''రాత్రా? నిన్న రాత్రంతా నైట్ డ్యూటీ చేసి అక్కడ చస్తుంటే నీ వొళ్లు హూనం చేశానంటావేంటీ?''

''కలలోనండీ''

-యశ్వంత్ విజయ్ (మదనపల్లి)